## Jagapati - by Jonnalagadda Srinivasa Rao

Back

| | |
|---|---|
| Year Released | : 2005 |
| Language | : Telugu |
| Actors | : Jagapati Babu, Rakshita, Navneet Kaur, Sai Kiran |
| Music Director | : MM Keeravani |
| Director | : Jonnalagadda Srinivasa Rao |
| Reviewer | : Parthu |
| Related Pages | : మీ అభిప్రాయాలు రచ్చబండ లో తెలియచేయండి |

ఈ పేజీని పంపండి

ఈ మధ్య మన టాలీవుడ్ కి పట్టిన "పింత" (కొత్త) జబ్బుల్లో ఒకటి "మాస్"టీరియా. హాలీవుడ్ లో ఆస్కార్ కు ఎంత పిలువ వుందో, భారతీయ చిత్రాల లో "మాస్" ఇమేజ్ కు అంత పవర్ వుంది. ఒక NTR, అమితాబ్, రజనీ కాంత్, మన చిరంజీవి అంతా సంచలనాలు సృష్టించారంటే వారికున్న "మాస్" ఇమేజ్ అలాంటిది! మరి అలాంటి ఇమేజ్ కి నేను మాత్రం ఏమి తక్కువ అనుకున్నారేమో జగపతి బాబు గారు, సరాసరి దిగిపోయారు రంగం లోకి "ఏ సెంటర్ అయినా ఓకే" అంటూ. ఇలాంటి మేనరిజం వుంటే చాలు "హీరోయిజం" దానంతట అదే తన్నుకుంటూ వచ్చేస్తుంది అనుకోవడం ఈయన చేసిన మొదటి తప్పు! అదే మన్నా ప్రతి ఏటా రెగ్యులర్ గా వచ్చే వరదలా లేక భూకంపాలా తన్నుకుంటూ రావడానికి!? మాస్ ఇమేజ్ అనేది టైటిల్ గా పెట్టుకుంటేనో లేదా HMV వారి అరిగిపోయిన గ్రామ్ ఫోన్ రికార్డ్ లా ఒకటే డైలాగ్ ని చూపుడు వేలు ముక్కు దగ్గర పెట్టుకుని అప్పజెప్పేస్తేనో వచ్చెయ్యడానికి? "మాస్" ఇమేజ్ తెచ్చేసుకోవాలనే తాపత్రయం లో కధ నీ, కధనాన్నీ పక్కదోవ పట్టించేసి, ప్రేక్షకుల ని తిక్కదోవ పట్టేలా చేసారు జగపతి మరియూ అతని బృందం.




ఇక కథ లోకి బలవంతంగా వెళ్తే, ఆ వూరి పేరు "పులిచెర్ల". ఎక్కడా ఫార్ములా తప్పకుండా ఆ

వూరి కి కూడా ఓ ఇద్దరు పెద్ద మనుషులు. ఒకరు ప్రదీప్ రావత్ (MLA), ఇంకొకరు తనికెళ్ళ. విలన్ (ప్రదీప్ రావత్) తన దైనందిన కార్యక్రమాల్లో భాగం గా ఓ జర్నలిస్ట్ (చంద్ర మోహన్) ని చంపివేసే సీన్ తో ప్రేక్షకుల సహనానికి పరీక్ష మొదలవుతుంది. చనిపోయిన చంద్ర మోహన్ కొడుకు (సాయి కిరన్), విషయం తెలుసుకుని తనికెళ్ళ సహాయం తో ఓ గ్రూపునేసుకొని విలన్ మీదకి వెడతాడు చంపుదామని! అక్కడ వున్నవాడు "విలన్"! సినిమా క్లైమాక్స్ కి రాకుండా ఎలా చస్తాడు మరి? అందుకని రక్షించేవాడు ఒకడుండాలి. ఇక మనకి మామూలే, కళ్ళూ, కాళ్ళు, చేతులూ, ఇలా శరీరం లోని సకల అవయవాలనూ కెమేరా కవర్ చేసే కార్యక్రమం పూర్తి అయిన తరువాత "హీరో" గారు రంగప్రవేశం చేస్తారు. సినిమా టైటిల్ ఏంటో వీడియో కేసెట్ రెంట్ చేసిన ప్రతీ వాడికీ, రోడ్ల మీద పోస్టర్స్ చూసి సినిమా కి వచ్చిన ప్రతీ ప్రేక్షకుడికీ తెలుసు కదా, అయినా సాయికిరన్ తో వున్న గుంపు లో ఓ వెర్రి వెంగళప్ప "ఎవడ్రా నువ్వు?" అనే చచ్చు ప్రశ్న వేస్తాడు. అప్పటి కే హీరో రొటీన్ ఇంట్రొడక్షన్ సీన్స్ తో బిక్కచచ్చిన మనం ఆ ప్రశ్న వేసిన వాడి వొంక అసహ్యం గా, నిస్సహాయం (helpless) గా చూస్తాం. Close-up షాట్ లో హీరో గారు "పతి..." అని ఓ 20 సెకన్లు రెస్ట్ తీసుకొని, "జగపతి" అంటారు టైటిల్ కి జస్టిఫికేషన్ ఇస్తూ! ఇక ఈ డైలాగ్ తోనే ఆయన సగం సినిమా దున్నేస్తాడు.

ప్రదీప్ రావత్ ని సాయికిరన్ బృందం నుంచి జగపతి రక్షించడం తో, మనకి అతను ఏ కిరాయి గూండా నో లేక విలన్ కి ఏదో ఒక భుజం లాంటి వాడో అని అర్ధమవుతుంది. ఈ లోగా సాయికిరన్ మళ్ళీ ఆవేశపడి, నగర నడిబొడ్డు లో జీప్ ఆపుకుని, టాపెక్కి పడుకున్న జగపతి ని చంపడానికి ప్రయత్నం చేస్తాడు. ఈ సారి పెనుగులాట లో సాయికిరన్ అనుకోకుండా మరణిస్తాడు. చుట్టూ చేరిన జనాన్ని వుద్దేశించి అప్పుడే అక్కడికి చేరుకున్న ఓ TV రిపోర్టర్ (రాజా రవీంద్ర) "ఇంత అన్యాయం జరుగుతుంటే ఎక్కడయ్యా ఈ వూరి SI?" అంటాడు. "భలే వాడివే, ఆయనే వుంటే మంగలెందుకని..ఈ వూరి SI జగపతి" అని చాలా కూల్ గా చెపుతాడు ఆ నగర నివాసి. షాక్ తిన్న రాజా రవీంద్ర జగపతి ని ఇంటర్వ్యూ చెయ్యబోతాడు అసలు ఎందుకంత తప్పుడు గా ప్రవర్తిస్తున్నావని! వాడి కే రివర్స్ లో క్లాస్ పీకి నేను ఒక్కడి నే మారినంత మాత్రాన దేశం మారిపోతుందా అని తనూ, డైరెక్టర్ స్క్రీన్-ప్లే రాసుకునేప్పుడు బుర్ర లేకుండా వూహించిన లాజిక్ ని ప్రేక్షకుల మీద కూడా రుద్దటానికి ప్రయత్నిస్తాడు. చివరకి చేతులెత్తేసిన రాజా రవీంద్ర జగపతి ని మార్చగలిగే వాళ్ళే లేరా అని ముక్కోటి దేవతలని ప్రార్ధిస్తాడు.

వాళ్ళు కరుణించి హీరోయిన్ (రక్షిత) ని ఆ వూరి లో రైల్వే ఉద్యోగిని గా పంపిస్తారు. మొదటి చూపులోనే, మామూలు గా హీరో కి హీరోయిన్ నచ్చేస్తుంది. ఒకటి, రెండు మసాలా పాటలు పూర్తి అయిన తరువాత హీరోయిన్ హీరో వంక తీక్షణం గా చూస్తున్నట్టు మనకి చూపిస్తారు (బహుశా షూటింగ్ గాప్ లో అభిప్రాయ బేధాల వల్ల కామోసు!). అంతేకాక ఈవిడ సరాసరి చంద్ర మోహన్ వాళ్ళింట్లో కి ప్రవేశించేసి దీపాలూ, అగరవొత్తులూ లాంటివి వెలిగిస్తుంటుంది. అది చూసి ప్రేక్షకులు ఏమాత్రం కంగారు పడక పోయినా, చంద్ర మోహన్ భార్య (సుధ), కూతురూ (ఆ పిల్ల ఎవరో) కంగారు పడిపోతారు, పైగా "ఎవరమ్మా నువ్వూ..?" అంటూ కొన్ని అమాయక ప్రశ్నలు వేస్తారు. అన్నిటికీ సస్పెన్స్! (so called) సమాధానం గా చిరునవ్వులు రువ్వుతుంది హీరోయిన్. ఇక పీకల లోతు ప్రేమ లో కూరుకుపోయిన "సీతాపతి" గారు, సారీ, "పతి..జగపతి" గారు, విలన్ కి కుడి భుజం గా కాదు కదా, భుజం మీద కండువా లాగ కూడా వుండకుండా, హీరోయిన్ తో గెంతులేస్తున్నాడని విలన్ కి కోపం వచ్చేస్తుంది. దెబ్బ ఎలా తియ్యాలా అని చూస్తుండగా, జగపతి స్నేహితుడైన రఘుబాబు ఆ వూరి లోకి ఎంటర్ అవడం తో హీరోయిన్ ఎవరో కాదనీ, సాయికిరన్

పెళ్ళాడిన వ్యక్తి అని తెలుస్తుంది. నిజం తెలిసిన ఆ వూరి జనాలందరి కీ భయం పట్టుకుంటుంది, అసలే జగపతి తిక్క వెధవ, మారాడు (redefined) కదా అనుకుంటే, ఇంతలో ఈ గోల, ఇప్పుడు ఈ విషయం తెలిస్తే మదం ఎక్కిన గజం అవుతాడెమో అని భయపడి చస్తుంటారు. విషయం తెల్సిన జగపతి రెండు నిమిషాలు ఏమి మాట్లడకుండా ఆలోచించి (బహుశా ఆ రోజు షూటింగ్ స్పాట్ కి డైలాగ్ షీట్ రాలేదనుకుంటా టైమ్ కి!) అక్కడ నుండి వెళ్ళిపోతాడు.

ఈలోగా విలన్ దైనందిన కార్యక్రమాలు తెలుసుకున్న రాజా రవీంద్ర రిపోర్ట్ చెయ్యడానికి సిటీ వెడుతుంటే విలన్ మనుషులు అతన్ని చంపేస్తారు. అది చూసిన హీరోయిన్ ని రక్షిస్తాడు జగపతి. అంతే కాక, ఇక నుండీ మంచి ని గెలిపిస్తా అనడం తో మనం క్లైమాక్స్ కి చేరుకున్నాం అని ప్రేక్షకుల కి పట్టలేనంత ఆనదం కలుగుతుంది. చంద్ర మోహన్ కూతుర్ని, విలన్ కొడుకు ప్రేమించి పెళ్ళి చేసుకోవాలి అనుకుంటే, రాజకీయ విరోధాన్ని తొలగించుకోవడానికి తనికెళ్ళ కూతురి తో సంబంధం నిశ్చయం చేస్తాడు విలన్, ప్రదీప్ రావత్. ఇక ఇటు ప్రేమ జంట, అటు వూరి వాళ్ళు, మరో పక్క ప్రేయసి (రక్షిత) నీ మెప్పించే ప్రయత్నం లో పోరాటాల మీద పోరాటాలు చేసి ప్రేక్షకుల ని నొప్పిస్తాడు జగపతి. తన తప్పు తను తెలుసుకున్నాడు కాబట్టి జగపతి ని క్షమించి పెళ్ళి చేసుకుంటా అని రక్షిత పాత్ర అనడం తో ప్రేక్షకులు వూపిరి పీల్చుకుంటారు. ఇన్నాళ్ళూ ఈ జగపతి "ఏకాకి (single), ఇక నుండీ నిజమైన ఖాకీ (పోలీస్)" అని కాలర్ ఎగరేస్తూ మనకి చెప్పడం తో మనం TV రిమోట్ కంట్రోల్ వెతుక్కునే ప్రయత్నం లో పడతాము.

కీరవాణి తన ఘోరబాణి ని వినిపించాడు ఈ చిత్రం లో.

డైరెక్టర్ జొన్నలగడ్డ కాస్త కాదు బోలెడంత శ్రద్ధ వహించాలి స్క్రిప్ట్ మీద.

సునీల్ షెట్టి, నవనీత్ కౌర్ ల మధ్య నడిచిన చవకబారు సన్నివేశాలు దర్శక, నిర్మాతల అభిరుచి కి అద్దం పడతాయి. 18 ఏళ్ళ లోపు పిల్ల చేత పని చేయించడం నేరం లాంటి చట్టం మాత్రమే కాకుండా 18 ఏళ్ళ లోపు పిల్లల్ని సినిమా లో జుగుప్సాకరమైన సన్నివేశాలలో వుపయోగించరాదు అనే చట్టం కూడా తెస్తే బావుంటుంది. (అసలు జుగుప్స అనేది ఏ లెవల్ లోనూ వుండకూడదు లెండి అది వేరే విషయం!).

ఈ సినిమా లో చెప్పుకోదగినవి, సినిమా అయిపోయిన తరువాత చూపెట్టిన "behind the scenes". క్లైమాక్స్ ఫైట్ లో జగపతి బాబు ని ఒక పూర్తిగా మూసేసిన బాక్స్ లో ఓ 2-3 నిమిషాలు వుంచుతారు. అది జగపతి బాబు రిస్క్ తీసుకుని డూప్ లేకుండా చెయ్యటం చూపించారు. అభినందించాలి బాబు ని.

మీరు కూడా నా లాగ, ఏదో ఒక కొత్త తెలుగు సినిమా చూడకుండా వీకెండ్ గడపలేను అనుకునే బాపతు అయితే, ఈ చిత్రం మీ కోసం.